ప్రజాశక్తి

సోమవారం 22 ఏప్రిల్ 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

బిజెపిని గద్దె దించడమే ఇండియా వేదిక లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న వి. రాంభూపాల్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

దేశంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఇండియా వేదిక ఈ ఎన్నికలలో పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక షాదీ మహల్‌లో నిర్వహించిన జిల్లా సిపిఎం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంభూపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించవలసిన పద్ధతులు గురించి వివరించారు. ప్రధానంగా బిజెపి ఇచ్చిన నాలుగు హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుబడుదారుల కొమ్ముకాస్తూ సామాన్యుల నడ్డి విరిస్తున్నాడన్నారు. తాను అధికారంలోకి వస్తే నల్లధనం వెనక్కి తెప్పించి దేశంలో ప్రతి ఇంటికి రూ. 15 లక్షలు ఇస్తామని, ప్రతి ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, దేశంలో అవినీతి అంతం చేస్తామని వ్యవసాయ ఆదాయం రెండింతలు చేస్తామని చెప్పిన మోడీ ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. నిరుద్యోగం, ధరలు పెరిగిపోవడం, దేశ సంపదను ఆదాని లాంటి ధనికులకు కట్ట పెట్టడం జరిగిందన్నారు. ప్రతి రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్నాడని, ధనికులు మరింత ధనికులుగా మార్చారే తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. ప్రతి ఎన్నికల ముందు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ ఎన్నికల ముందు కూడా అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట ముందుకు తెచ్చారన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి దేశంలోని లౌకిక వాదులు ఒక్కతాటిపై వచ్చారన్నారు. టిడిపి, వైసిపి, మోడీకి వంత పాడుతున్నాయే తప్ప ఎక్కడ ఎప్పుడు విమర్శించలేదన్నారు. అందుకే ఈ ఎన్నికలలో బిజెపిని ఎందుకు

మిగతా 3లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు – 2024 కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూమ్‌లలో పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూమ్‌లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రాల్లో, స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో ఏర్పాట్లు పటిష్టంగాఉండాలన్నారు. మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. పోలింగ్ కన్నా మూడు రోజులు ముందు సెక్టోరియల్ అధికారులు, ఎఆర్ఒలు, బిఎల్ఒలతో రిటర్నింగ్ అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు జిల్లాకు రానున్నారని, పరిశీలకులు వచ్చినప్పుడు అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అంశంపైన వారికి పూర్తిగా వివరించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది నియామకం, భద్రత ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, రాంభూపాల్ రెడ్డి, వెన్నెల శ్రీను, తహశీల్దార్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అన్ని స్థానాల్లో విజయం సాధించాలి

వైసిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి- హిందూపురం

బీఫామ్ అందజేస్తున్న నవీన్ నిశ్చల్

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఎపి ఆగ్రోస్ ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ అన్నారుజ ఈ మేరకు ఆయన ఆదివారం తన కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయం పంపిన బిఫారాలను అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతు జగనన్న సంక్షేమ పథకాలే పార్టీ గెలుపునకు సోపానాలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొంటాననిఅన్ని స్థానాలతో పార్లమెంట్ స్థానంలో విజయం సాధించే విధంగా ఐక్యంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు జిల్లా వ్యాప్తంగా పోటీలో ఉన్నా అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో బాలయ్య, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప

బి ఫామ్ అందుకున్న బాలయ్య

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న బాలయ్య ఆదివారం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి ఫారం అందుకున్నారు. గతంలో కన్నా ఈ సారి అధిక మెజార్టీతో గెలవాలని బాలయ్యకు బాబు సూచించారు. ఈసందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప చంద్రబాబును కలిసి పుష్పగుచ్చం అందించారు.

అభ్యర్థులకు అందిన బిఫామ్‌లు

మడకశిర టిడిపి అభ్యర్థి మార్పు
చెలరేగిన నిరసనలు
సునీల్‌కుమార్ స్థానంలో ఎంఎస్.రాజు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నామినేషన్ల దాఖలు గడువు ముగియడానికి సమయం ఆసన్నమవుతుండటంతో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకున్న విషయం తెలిసిందే. దీంతో ప్రధాన పార్టీలు తమ పార్టీ అభ్యర్థులకు బిఫామ్‌లను ఆదివారం అందజేశాయి. టిడిపి, వైసిపి బిపామ్‌లను అందజేశాయి. టిడిపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో అందజేశారు. వైసిపి ఆ పార్టీ నాయకులు అభ్యర్థులకు నేరుగా అందజేశారు.అయితే టిడిపి మడకశిర అభ్యర్థిగా సునీల్ కుమార్‌ను ఇది వరకు ప్రకటించినా బిఫామ్ ఇచ్చే సమయంలో అభ్యర్థిని మార్చింది. రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజుకు బిఫామ్ అందజేసింది. ఈ విషయం తెలిసిన వెంటనే మడకశిరలో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ఎంఎస్.రాజు గో బ్యాక్ అంటూ సునీల్ కుమార్ మద్దతుదారులు ఆందోళనలు చేపట్టారు. సునీల్‌కుమార్‌కు టిక్కెట్టు కేటాయించినప్పటి నుంచి మడకశిరలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అభ్యర్థిని మార్చాలని ఒక గ్రూపు ప్రకటించిన వెంటనే నిరసనలు చేపట్టింది. ప్రధానంగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మద్దతుదారులు సునీల్‌కుమార్‌కు టిక్కెట్టు ఇవ్వడాన్ని ముందు నుంచి వ్యతిరేకిస్తూ వచ్చారు. దీంతో మార్పు ఉండే అవకాశముందని చాలాకాలంగా ప్రచారం నడుస్తూ వచ్చింది. అయితే నామినేషన్ల గడువు కూడా రావడంతో ఇప్పటికే సునీల్‌కుమార్ నామినేషన్ దాఖలు కూడా

మిగతా 3లో

అభ్యర్థి మార్పుపై తెలుగు తమ్ముళ్ల నిరసనాగ్రహం

టిడిపి జెండాలు దహనం చేస్తున్న సునీల్ కుమార్ మద్దతుదారులు

పార్టీ కార్యాలయంపై దాడి
ప్లెక్సీలు, ఫొటోలకు నిప్పు

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మార్పుపై స్థానిక తెలుగు తమ్ముళ్లలో నిరసనాగ్రహం వ్యక్తమైంది. అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్‌ను ఇదివరకు ప్రకటించిన అధిష్టానం అకస్మాత్తుగా ఎమ్మెస్ రాజు పేరును అభ్యర్థిగా ప్రకటించడంతో ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. 'నాన్ లోకల్ వద్దు లోకల్ ముద్దు' అని నినాదాలు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. పేద కుటుంబానికి టికెట్

మిగతా 3లో

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్పీ వెంకటశివారెడ్డి

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ఆత్మకూరు : ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని బి.యాలేరు, సనప, మదిగుప్ప గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో మౌలిక వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి పోలింగ్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఎలాంటి అలర్లు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించకూడదన్నారు. పేకాట జోలికి పోకూడదన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కమనీయం.. శివపార్వతుల కళ్యాణం..

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఆదివారం శాస్త్రోక్తంగా, వేదమంత్రోచ్చరణలతో సాగింది. జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వియోగంగావించారు. సాయంత్రం స్వామివారి ముత్యాల పల్లకి ఉత్సవసేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థుల వీడ్కోలు

శింగనమల : మండల పరిధిలోని చిన్నమట్లగొంది గ్రామంలో ఉన్న సంజీవరాయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ చిన్నమట్లగొంది గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేసి ఎంతోమందికి విద్యను అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అలాగే ఎంతోమంది అనాథ పిల్లలను తమ పాఠశాలలో చదివిస్తూ వారికి ఉన్నత భవిష్యత్తును ఇస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్లు మంజుళవాణి, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, ఝాన్సీ, హరిత, చరిత, రిప్కా, పుష్ప, కల్పన, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన

అనంతపురం కలెక్టరేట్ : సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్స్ ఓటింగ్‌పై అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం (153) ఎన్నికల అధికారి గ్రంధి వెంకటేష్ అవగాహన కల్పించారు. ఆదివారం డ్వామా సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ టీం, హోం ఓటింగ్ టీంలతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై సమీక్షించారు. పోస్టల్ బ్యాలెట్స్, హో ఓటింగ్ విషయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఇంటికి వెళ్లినప్పుడు అనుసరించాల్సిన మార్గదర్శకాలు ఫామ్ 13ఎ, 13బి, 13సి ఎలా నింపాలి పోస్టల్ ఓట్ ఎలా వేయాలన్న అంశాలపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఉద్యోగస్తులు ఎప్పుడూ ఎలా ఓటింగ్ వేయాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో 153 అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజక వర్గం (ఏఇఆర్ఓ-1) తహశీల్దార్ శివరామి రెడ్డి, ఏఇఆర్ఓ-2 ల్యాండ్ రిఫార్మ్స్ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కార్యాలయం డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతమ్మ (ఏఇఆర్ఓ-5) తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం : అనంతపురం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ మార్గ్, బుక్కరాయసముద్రం రహదారులపై పోలీసులు ఆదివారం ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, సి.ఐ వి.రెడ్డెప్ప హాజరై వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల వేళ డబ్బు, లిక్కర్ అక్రమ రవాణా జరుగకుండా వాహనాల తనిఖీ చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

గడ్డివాములను పరిశీలిస్తున్న పోలీసులు

సమస్యాత్మక గ్రామాల్లో..

తాడిపత్రి రూరల్ : మండల వ్యాప్తంగా పలు సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ఆదివారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామం వీరాపురంలో రూరల్ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్ఐ సాగర్ తమ సిబ్బందితో నాకాబందీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానిత ఇళ్లు, గడ్డివాములను క్షుణ్ణంగా తనతిఖీ చేశారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నేడు 'విశ్వన్న' నామినేషన్‌కు తరలిరండి : ఎంపిపి

వజ్రకరూరు : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి సోమవారం వేయనున్న నామినేషన్ కార్యాక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గడేకల్, హావలిగి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నామినేషన్ తరలిరావాలని ఆహ్వానపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, రఘురాములు, ఎంపిటిసి ఓబులేసు, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన

విద్యార్థులను అభినందిస్తున్న గేట్స్ యాజమాన్యం

గుత్తి : స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పాలిసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. దాదాపు 300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనటుల కళాశాల యాజమాన్యం తెలిపింది. పరీక్ష ఫలితాల్లో ఝాన్సీ మొదటి స్థానం, నిహారిక రెండో స్థానం, తాజున్ మూడో స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. వారికి కళాశాల యాజమాన్యం నగదు ప్రోత్సాహాన్ని అందజేసింది.

కాంట్రాక్టర్ కె.నాగరాజు రాయల్‌కు సన్మానం

నాగరాజును సన్మానిస్తున్న రెడ్‌ప్లస్ డోనర్స్ ఆర్గనైజేషన్ సభ్యులు

గుత్తి : కాంట్రాక్టర్ కె.నాగరాజు రాయల్‌ను రెడ్‌ప్లస్ డోనర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆర్గనైజేషన్ ఇటీవల పట్టణంలో అనాఆశ్రమం ఏర్పాటు చేసేందుకు భవనాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణం కోసం దాత కె.నాగరాజురాయల్ మూడు ట్రాక్టర్ల సిమెంటు, ఇటికలు, ఇసుకను విరాళంగా ఇచ్చారు. ఇందుకు కృతజ్ఞతగా రెడ్‌ప్లస్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ షేక్షావలి, కోశాధికారి వలి, హరి, మున్నా, తదితరులు శాలువా, పూలమాలతో నాగరాజును సత్కరించారు.

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధరణ ఎన్నికల నిర్వహిస్తున్న నేపథ్యంలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వి.రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని రూరల్ కాలనీలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగాలు కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వికలాంగులకు ఇంటి స్థలాలు ఇల్లు కట్టించాలన్నారు. అర్హులైన ప్రతి వికలాంగులకు మోటార్ సైకిల్ ఉచితంగా ఇవ్వాలన్నారు. ఉచితంగా వికలాంగులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రత్యేక స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి వికలాంగుడికీ అంత్యోదయ కార్డు మంజూరు చేయాలన్నారు. 35 కేజీలు బియ్యం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు.

కామ్రేడ్ శంకర్ మృతి బాధాకరం

నివాళులర్పించిన సిపిఎం నాయకులు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, (ఇన్‌సెట్‌లో) శంకర్ (పాతచిత్రం)

ప్రజాశక్తి-శింగనమల

సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మలిశెట్టి శంకర్ మృతి బాధాకరమని సిపిఎం నాయకులు భాస్కర్ కుమ్మెత చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని తరిమెల గ్రామంలో శంకర్ మృతిచెందడంతో సిపిఎం నాయకులు గ్రామానికి చేరుకుని మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ 2008లో సిపిఎం సభ్యత్వం తీసుకుని సుదీర్ఘకాలంగా పని చేశారన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. సిపిఎం శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారన్నారు. 2008లో తాగునీటి సమస్య కోసం, సోలార్ కంపెనీ వారు పెన్నానదికి ఆనుకుని బావి ఉద్యమం చేపట్టి అడ్డుకున్నారన్నారు. దీంతో అప్పట్లో కేసులు పెట్టడంతో జైలు జీవితం గడపడంతోపాటు ఐదేళ్లపాటు కోర్టు చుట్టూ తిరిగాడని గుర్తు చేశారు. అలాగే పెన్నానది నుంచి పక్క రాష్ట్రాలకు ఇసుక తరలిస్తుండటంతో అడ్డుకుని ఇసుక రవాణాను నిలిపివేశారన్నారు. శంకర్‌కు భార్య పుల్లమ్మ, కొడుకు తులసి, కూతురు సుజాత, ఉన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. సంతాపం తెలిపిన వారిలో తులసి, రామాంజనేయులు, గురప్ప, ఆంజనేయులు, ఓబులేసు, గంపమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి జలిజ సంఘం నాయకులు

వైసిపిలోకి చేరిన వారితో అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

రాయలసీమ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు బళ్లారి వెంకట్రాముడు ఆదివారం వైసిపిలో చేరారు. ఈయనతోపాటు పార్టీలో చేరిన పలువురికి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. అలాగే అనంతపురం నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పని చేస్తామన్నారు. వైసిపిలో చేరిన వారిలో నారాయణపురం తిరుపతయ్య, సుబ్బరాయుడు, చలపతి, శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, ఎస్సీ యువజన నేత జానీ, రాయల్ నగర్ వెంకటేషు, ఏఎస్ఆర్ నగర్ మాగయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, నాయకులు గుజరీ వెంకటేష్, వాసంతిసాహిత్య, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, నాగేంద్ర, అమర్, సత్తెన్న, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణు, రాయల్ మనోజ్, మనోజ్‌రెడ్డి, కోనేటి సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రచారం చేస్తున్న పరిటాల సిద్ధార్థ

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని వేపచెర్ల, ఎగువతండా, దిగువతండా, సనప, రంగంపేట, మదిగుబ్బ, మదిగుబ్బ తండా, బి.యాలేరు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ, ఎంపీ అభ్యర్థి బికె.పార్థసారధికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, నాయకులు పరిటాల సిద్ధార్థ. ధర్మపురి బాలాజీ, రవీంద్రప్రసాద్, శశాంక్‌చౌదరి, గడిపూడి నారాయణస్వామి, గొరిదిండ్ల అనిల్‌చౌదరి, మారెక్క, కుళ్లాయప్ప, వెంకట్‌నారాయణ, పిల్లల వేణుగోపాల్, పద్మావతమ్మ, లక్ష్మీదేవమ్మ, చెన్నమ్మ, ఉషమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఒకచోట కలిసిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

ఉరవకొండ మండలంలోని రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-1996లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశం ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు జానకి అధ్యక్షతన ఆనాడు ఉపాధ్యాయులు, 60 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు విరుపాక్షప్ప, కరిబసప్ప, కృష్ణమూర్తి, శివానంద, సుధా, మర్రిస్వామి, రుద్రానంద, లక్ష్మి, మంజుల, నీలకంఠ, రామదాసు, మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'పురం' కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఇనాయతుల్లా

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం అసెంబ్లీ కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థిగా పట్టణానికి చెందిన ఇనాయ తుల్లాను ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు షర్మిళ ఇనయతుల్లాకు బి ఫారం అందించారు. గెలుపే లక్ష్యంగా ముందుకు పోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి, వైసిపి రెండు బిజెపి పార్టీలే అన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

షర్మిల చేతుల మీదుగా బి ఫారం అందికుంటున్న అభ్యర్థి ఇనాయతుల్లా

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం

ఐక్యవేదిక కమిటీ ఛైర్మన్ కెఆర్. సూర్యనారాయణ

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేస్తామని ఐక్య వేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా కమిటీ ఛైర్మన్ కెఆర్. సూర్యనారాయణ తెలిపారు. అనంతపురం రూరల్ పరిధిలో చిన్మయనగర్‌లోని ఆర్‌జెసి ఫంక్షన్ హాల్‌లో ఐక్యవేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెఆర్.సూర్య నారాయణ మాట్లాడుతూ సమావేశాన్ని విజయవంతం చేసిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఉద్యోగుల పక్షాన్ని నిలబడతామని అన్నారు. ఉద్యోగ కుటుంబాల అంతర్గత సమావేశం నిర్వహించుకోవడానికి రాజ్యాంగం మనకు హక్కును కల్పించిందని దీనికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని చెప్పారు. దాదాపుగా రూ. 25 వేల కోట్లకు పైగా ఉన్న బకాయిలను ఉద్యోగులకు ఏ విధంగా రాబోయే రోజుల్లో చెల్లిస్తారో అనే స్పష్టత ఉద్యోగులకు తెలియాల్సిన అవసరం ఉందని, ఇన్ని వేల కోట్ల రూపాయలు బకాయిలుగా పేరుకుపోతున్నా ఉద్యోగ సంఘాలు ఎవరూ కూడా స్పందించకపోవడం బాధాకరమని వాపోయారు. ఇలా ప్రతి సంవత్సరం కరువుభత్యం, పిఆర్సి ఇతర బకాయిలన్నీ పేరుకుంటూ పోతే ఎప్పుడు ఎలా చెల్లిస్తారో అనే అయోమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఉన్నారన్నారు. పిఆర్‌సి కమిటీ వేసి దాదాపు సంవత్సరం అవుతోందన్నారు. వచ్చే ప్రభుత్వమైనా మెరుగైన పిఆర్సి ఉద్యోగులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పిఆర్సి బకాయిలు అలాగే ఉంటూ వీటిని ఉద్యోగుల రిటైర్మెంట్ నాటికి ఎలాంటి వడ్డీ చెల్లించకుండా ఇస్తామని పేర్కొనటం ఆర్థికంగా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడమే అన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు కొన్ని వేల కోట్ల రూపాయల కరువు భత్యం బకాయిలు చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయన్నారు. 90శాతం క్యాష్ గా చెల్లించాల్సిన బకాయిలు సిపిఎస్ ఉద్యోగులకు నేరుగా చెల్లించాల్సి ఉండగా వీటికి సంబంధించి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఇంకా చెల్లించక పోవడం బాధాకరమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం ఎదురైనా విలీన సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. సర్వీస్ రెగ్యులరైజేషన్ ఆలస్యం అయినందున ప్రతీ ఉద్యోగికి 9నుండి 10నెలల జీతం పెండింగ్ లో ఉందని వివరించారు. మూడు దశాబ్దాలుగా ఎలాంటి సర్వీస్ రూల్స్ లేకుండా పదోన్నతులు కోల్పోతున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాల అలసత్వం కారణంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ విషయంలో ప్రత్యామ్నాయాలు ఆలోచించాలన్నారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ , కంటింజెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య వేదిక కృషి చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్, ఉపాధ్యక్షులు రవీంద్ర బాబు, రమేష్ కుమార్, పాపా రావు, కేదారేశ్వర రావు, అబ్దుల్ రజాక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీకృష్ణ, సత్య సాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శులు మహేశ్వర రెడ్డి, రాము నాయక్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PUTTAPARTHI
O.S. 54/2022

Between:
E.Sri Ramulu ...వాది
V/S
S.Charitha
S.Reddy ...ప్రతివాది

Sammons To The Defendents No:1,2

To
1.S.Charitha D/o Late S.Prasad
2.S.Reddy S/o Late S.Prasad
All are Residings of Old D.No:1-139 bypass Road Kadiri at Present Residings of D.No:3-50 and 3-51 Hindupuramu Main Road Prathama Chikista Kendram, Gouram Street Kadiri Town and Post, Sri Sathya Sai District.

పై వాది మీపై దావాలోని నగదు మొత్తమును రాబట్టుకొనుటకు పై దావాను కోర్టులో వేసినారు. పై దావాలో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు మరియు O.S. 54/2022 తో పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేసినారు. కావున పై దావా తేది 26/04/2024వ తేదిన వాయిదా ఉన్నది. కావున మీరు సదరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
చల్లా రాజగోపాలు, B.A., L.L.B,
చల్లా బిందు, M.Com., L.L.B,
న్యాయవాదులు, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా.
సెల్:6302132199,9440964058

ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయుల తొలగింపు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సాధరణ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ విధించిన ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ సస్పెండ్ చేశారు. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారాలు, మద్దతు ప్రకటనలు చేసినందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం సస్పెండ్ అయిన ఉద్యోగులు, వాలంటీర్ల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ వెల్లడించారు. బెలుగుప్ప మండలం, తగ్గుపర్తి గ్రామం జడ్పీహెచ్ స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కరణం హరిక్రిష్ణ, కుందుర్పి మండలం, మాయదర్లపల్లి గ్రామం ఎంపియుపి స్కూల్ ఎస్‌జిటిగా పని చేస్తున్న విజయ్ భాస్కర్‌లను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్ నియోజకవర్గం గుత్తి టౌన్ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్‌గా పని చేస్తున్న ఎస్.అబ్దుల్ కరీం, ఆర్.మంజుల బాయిలను సస్పెండ్ చేశారు. ఎన్నికల నియమావళి అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆరుగురు ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఎన్నికల అధికారి సస్పెండ్ చేశారు. 23 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 12 మంది రేషన్ డీలర్లు, 72 మంది వాలంటీర్లను తొలగించారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు ఇప్పటి వరకు రూ.3,06,15,852 కోట్లు నగదు. రూ.21,57,048 లక్షలు విలువ చేసే 10,055.9 లీటర్‌ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని గిర్రాజు కాలనీకి చెందిన ఉస్మాన్(25) ఆదివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్మకు పాల్పడ్డాడు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. గిర్రాజు కాలనీకి చెందిన ఉస్మాన్ బజాజ్ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. చాలా సేపు తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి ఉరి వేసుకున్న ఉస్మాన్‌ను కిందకు దించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య షంషాద్, ఒక కుమారుడు ఉన్నారు. అతడి ఆత్మహత్యకు కారణాలు పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని మాల్యవంతం సమీపంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద సుంకన్న(60) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఓ గుర్తు తెలియని వ్యక్తి మూడు రోజుల క్రితం కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్దకు వచ్చి తన పేరు సుంకన్న అని, అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి ఆశ్రమం వద్దనే నిద్రించాడు. ఉదయం ఎంతసేపయినా పడుకునే ఉండడంతో అక్క డున్న వారు నిద్ర లేపడానికి ప్రయత్నించగా లేవలేదు. వారు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్క డికి చేరుకుని పరిశీలించారు. అతడు తన పేరు సుంకన్న అని చెప్పారని, ఇతర వివరాలు తెలియవని ఆశ్రమం వద్ద ఉన్న వారు తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ఆర్‌డిటి ఆసుపత్రిలో ఉంచారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఇద్దరిపై కేసు

పుట్లూరు : మండల పరిధిలోని శనగలగూడూరు గ్రామంలో ఘర్షణ కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 17న శనగలగూడూరులోని ఓ హోటల్ వద్ద ఎస్సీ కాలానికి చెందిన భూమిపాక నాగేంద్ర, నారాయణరెడ్డి, కొంతమంది గొడవ పడ్డారు. ఈ గొడవలో ఇరువురి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అరటి తోట దగ్ధం

నార్పల : మండలం పరిధిలోని గంగనపల్లి లో బల్లా జయచంద్ర అనే రైతుకు చెందిన అరటి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు 12 ఎకరాలలో అరటి చెట్లు, డ్రిప్ పరికరాలు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. సుమారు పది లక్షల వరకు నష్టం వాటిల్లుందని బాధిత రైతు ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు .

మొదటి పేజీ తరువాయి

బిజెపిని గద్దె దించడమే లక్ష్యం

గద్దె దింపాలి, వైసీపీని టిడిపిని ఎందుకు వ్యతిరేకించాలి. అన్న అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న బిజెపిని దానికి వంత పాడే పార్టీలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అంతకు మునుపు పుట్టపర్తి నియోజకవర్గం లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం నిజాయితీకి నిలువుటద్దమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా కేంద్రంలో ఇండియా వేదిక అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, బడా సుబ్బిరెడ్డి, జంగాలపల్లి పెద్దన్న, జెడ్‌పి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, స్థానిక నాయకులు బ్యాళ్ల అంజి, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబావలి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు అందిన బిఫామ్‌లు

చేశారు. ఈ సమయంలో అంటే చివరి నిమిషంలో బిఫామ్ ఇచ్చేటప్పుడు మార్పు చేశారు. ఈ మార్పు విషయం తెలిసిన వెంటనే సునీల్‌కుమార్ మద్దతుదారులు మడకశిర టిడిపి కార్యాలయంపై దాడి చేశారు. ఫ్లెక్సీలు అంటించారు. ఇక ఏ పార్టీలోనూ మార్పులేవి లేకుండానే బిఫామ్‌లు అందాయి. కాంగ్రెసు కూడా ప్రకటించిన ప్రకారమే అభ్యర్థులకు బిఫామ్‌లను అందజేసింది. అనంతపురం సిపిఐ ఇండియా వేదిక తరుపున పోటీలో ఉండగా తక్కిన స్థానాల్లో కాంగ్రెస్ పోటీలో ఉంది.

నేడు పెద్దఎత్తున నామినేషన్ల దాఖలుకు సన్నాహాలు

నామినేషన్ల దాఖలుకు ఇక మూడు రోజులు మాత్రమే సమయముంది. అయితే సోమవారం మంచి రోజన్న ఉద్ధేశ్యంతో పెద్దఎత్తున నామినేషన్ల దాఖలుకు పలువురు అభ్యర్థులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా బలప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఒక సెట్టు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ అధికారికంగా వేస్తున్నామన్న పేరుతో జనసమీకరణ కూడా భారీగా చేపడుతున్నారు. ఈ మేరకు తమ అనుయాయులు, సన్నిహితులు, తమ పార్టీ అభిమానులకు ఆహ్వానాలు సైతం ఇచ్చారు.

చివరి నిమషంలో ఛాన్సు కొట్టిన ఎంఎస్.రాజు

టిడిపి ఎస్సి సెల్ నాయకుడుగా ఉన్న ఎంఎస్.రాజు శింగనమల టిక్కెట్టును ఆశించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో పార్టీ తరుపున తన గొంతును గట్టిగా వినిపించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కుతుందని భావించారు. అయితే శింగనమల టిక్కెట్టు బండారు శ్రావణికే ఇవ్వడంతో ఎంఎస్,రాజుకు ఈసారి అవకాశముండదని భావించారు. చివరి నిమషంలో మడకశిర అభ్యర్థిని మార్చి ఎంఎస్.రాజుకు టిక్కెట్టును ఖరారు చేశారు. అయితే ఆయనకు మడకశిరలో ఏ మేరకు పట్టుందన్నది ప్రశ్నార్థకమే. శింగనమల వాస్తవ్యుడు అయిన ఎంఎస్.రాజు ఇక్కడి ప్రజలతో సంబంధాలున్నాయి. మడకశిర ప్రాంతంలో అది కూడా చివరి నిమిషంలో టిక్కెట్టును దక్కించుకున్న ఆయన ఏ మేరకు రాణించగలరన్నది చూడాల్సి ఉంది.

అభ్యర్థి మార్పుపై తెలుగు తమ్ముళ్ల నిరసనాగ్రహం

కేటాయించి చివరకు అతనికి టికెట్టు నిరాకరించడంతో ఆ కుటుంబం అంతా ప్రస్తుతం విషం తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయానా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సునీల్ కుమార్ పేరు ప్రకటించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మడకశిరలో యువగలం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆ సమావేశంలో కూడా సునీల్‌కుమార్ పేరును ప్రకటించారని గుర్తు చేశారు. నా తమ్ముడు అన్న లోకేష్ ఈరోజు ఆతమ్ముడి గొంతు కోయడానికి సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మండలంలోని ప్రతి గ్రామంలో రెండు మూడు సార్లు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ సునీల్ కుమార్‌కు ఉన్నఫలంగా బి ఫారం ఇవ్వకుండా తొలగించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. చంద్రబాబు నాయుడు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక టిడిపి కార్యాలయంపై దాడికి దిగారు. ఫ్లెక్సీలను, చంద్రబాబు ఫోటోలను తగలబెట్టారు. పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జెండాలను ఫ్లెక్సీలను రోడ్డుపై పడేసి తగలబెట్టారు. మడకశిరలో టిడిపిని ఓడిస్తామని శపథం చేశారు. ఎమ్మెస్ రాజు గోబ్యాక్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
గురువారం 2
ఫిబ్రవరి 2020

మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ప్రజలకు మేలు చేసిన సిఎం జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉరవకొండ మండలం వ్యాసాపురం, రాయంపల్లి గ్రామాల్లో 'ఇంటింటికీ మన విశ్వన్న' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రచార రథంపై రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 2014లో టిడిపి మేనిఫెస్టోలో 600కుపైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. ఇప్పుడు టిడిపి, జనసేన, బిజెపి కలిసి అధికారం కోసం కూటమిగా వస్తున్నారన్నారు. ఆ దుష్టకూటమిని చిత్తుగా ఓడించాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా అవినీతి లేని పాలన అందించారన్నారు. కావున మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వేశ్వరరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి ఉరవకొండ

నేడు ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం ఉంటుందని ఆపార్టీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా ఉరవకొండ లోని అనంతపురం బళ్లారి బైపాస్ రోడ్ పక్కన ఉన్న కేకే పెట్రోల్ బంక్ వద్ద నుండి గుంతకల్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటలలోపు విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్, వజ్రకరూర్, ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు మండలాలలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఈసందర్భంగా నాయకులు కోరారు.

చంద్రబాబు నుంచి బీఫారాలు అందుకున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

బీఫామ్ అందుకున్న టిడిపి అభ్యర్థులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

2024 ఎన్నికల్లో జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు బీఫారాలు తీసుకున్నారు. ఈమేరకు ఆదివారం విజయవాడలోని నివాసంలో ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థులు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరామ్, జెసి అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణిశ్రీ, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, పయ్యావుల కేశవ్ బీఫారాలను అందుకున్నారు.

అనంతలో ఎన్నికల ప్రచారం

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రచారం కొనసాగించారు. దగ్గుపాటి సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు పెండ్యాల శ్రీలత, మాజీ మేయర్ మదమంచి స్వరూప, రాష్ట్ర నాయకురాలు గాండ్ల విశాలాక్షి, మాజీ కార్పొరేటర్ రహమత్‌బీ, రాజారావు తదితరులు ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల అమలు కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఆయా డివిజన్‌లలో మాజీ కార్పొరేటర్లు, టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. 50 డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాళ్లు సునీత, శాంతి, లక్ష్మి, సిరిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

పామిడి : పట్టణంలోని పలువురు ఆదివారం టిడిపిలో చేరారు. మంజునాథ్‌రావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన సుమారు వంద కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ తనయుడు ఈశ్వర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గుమ్మనూర్ జయరామ్‌కు గుంతకల్లు టిడిపి టికెట్ కేటాయించినప్పటి నుంచి వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా వలసలు ప్రారంభమయ్యాయన్నారు. గుమ్మనూరు జయరామ్‌ను గుంతకల్లు గడ్డపై అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మరో 35 కుటుంబాలు గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో రమేష్, నాగేంద్ర, హవన్న, మంజు, ప్రవీణ్, రత్నాబాయి, శాంతి, చంద్రలేఖ, లక్ష్మీబాయి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

పామిడి : మండల కేంద్రంలోని 11, 12, 13వ వార్డుల్లో వైసిపి నాయకులు జానకిరామ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి, తదితరులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సమీపించడంతో టిడిపి నాయకులు మాయమాటలు చెప్పేందుకు వస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మకుండా ఎల్లవేళలా అండగా ఉంటే వై.వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించాలన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి శంకరనారాయణకు ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

'పరిటాల' కేంద్రంగా..

రాప్తాడు రాజకీయం..!

2009లో కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు
రెండుసార్లు పరిటాల సునీత గెలుపు
2019లో వైసిపి అభ్యర్థి తోపుదుర్తి విజయం
ఈ సారి ఎన్నికల్లో తీవ్ర పోటీ

రాప్తాడు నియోజకవర్గం అనగానే రాజకీయ వేడి కన్పిస్తుంది. ఇక్కడి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులే అందుకు కారణం. ముఖ్యంగా పరిటాల కుటుంబ కేంద్రంగా రాప్తాడు రాజకీయం సాగుతోంది. 2009 వరకు పెనుకొండ, శింగనమల, అనంతపురం నియోజకవర్గాల్లో ఉన్న కొన్ని మండలాలను వేరు చేసి కొత్తగా రాప్తాడు నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గం ఏర్పాటు అయినప్పటి నుంచి జరిగిన రెండు ఎన్నికల్లోనూ పరిటాల సునీత విజయం సాధించారు. 2019లో వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజయం సాధించారు.

ప్రజాశక్తి-రాప్తాడు

2009 ఎన్నికల ముందు వరకు రాప్తాడు కేవలం మండల కేంద్రం మాత్రమే. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రాప్తాడు

రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికల వివరాలు

సం॥	గెలిచిన అభ్యర్థి	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ	మెజార్టీ
2009	పరిటాల సునీత	టిడిపి	టిప్రకాష్‌రెడ్డి	కాంగ్రెస్	1,707
2014	పరిటాల సునీత	టిడిపి	టి.ప్రకాష్‌రెడ్డి	వైసిపి	7,715
2019	తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి	వైసిపి	పరిటాల శ్రీరామ్	టిడిపి	25, 575

నియోజకవర్గంగా మారింది. పెనుకొండ నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి, శింగనమలలోని ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలతో ఈ నియోజకవర్గం ఏర్పాటు అయ్యింది. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎన్నికలు జరగ్గా రెండు సార్లూ టిడిపి అభ్యర్థిగా పరిటాల సునీతనే ఎన్నికయ్యారు. 2009 ఎన్నికల్లో 1700, 2014లో ఏడువేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఆమె గెలుపొందారు. 2019లో మూడవ సారి జరిగిన ఎన్నికల్లో టిడిపి తరపున పరిటాల శ్రీరామ్, వైసిపి తరపున తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజయం సాధించారు.

పరిటాల సునీత

2014 ఎన్నికల్లో వైసిపి నుంచి పాత అభ్యర్థి ప్రకాష్‌రెడ్డే పోటీ చేస్తున్నారు. టిడిపి తరపున టిడిపి అభ్యర్థిగా పరిటాల సునీతను ఆపార్టీ అధిష్టానం ప్రకటించింది. రెండు పార్టీల నుంచి హేమాహేమీలు గెలుపుకోసం ప్రచారం జోరుగా చేస్తున్నారు.

పరిటాల శ్రీరామ్

ప్రకాష్‌రెడ్డి

ఒక్కో మండలంలో ఒక్కో పార్టీకి ఆధిక్యత

రాప్తాడు నియోజ వకర్గ పరిధి లోని మండలాలను పరిశీలిస్తే ఒక్కో మండలం ఒక్కో పార్టీకి మద్దతుదారులు ఎక్కువగా కన్పిస్తారు. గత ఎన్నికల్లో అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లిలో వైసిపికి ఓట్లు ఎక్కువగా రాగా, రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాల్లో టిడిపికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఈ సారి కూడా ఇదే రకంగా ఓట్లు వస్తాయన్న భావన ఆ రెండు పార్టీల్లోనూ విన్పిస్తోంది. కొందరు ద్వితీయశ్రేణి నాయకుల పార్టీ మార్పుల ద్వారా ఓటు బ్యాంకు అటు ఇటు మారే అవకాశం లేకపోలేదు. గెలుపే ధ్యేయంగా ఇద్దరు అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

అభ్యర్థుల ప్రకటన వరకు పరిటాల కుటుంబం తమకు రెండు సీట్లు ఇవ్వాలని టిడిపి అధిష్టానాన్ని కోరుతూ వచ్చారు. రాప్తాడుతో పాటు ధర్మవరం టికెట్ ఇవ్వాలని వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. అయితే అధిష్టానం ధర్మవరం టికెట్ పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో పరిటాల కుటుంబం రాప్తాడుకే పరిమితం అయ్యారు. ఈ సారి కూడాాప్తాడులో వైసిపి జెండా ఎగురవేయాలన్న పట్టుదలతో ప్రకాష్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. మరి రానున్న ఎన్నికల్లో ప్రజలు వీరిలో ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

సమస్యలు సృష్టిస్తే చర్యలు : డీఎస్పీ

అనంతపురం క్రైం : ఎన్నికల్లో సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి హెచ్చరించారు. ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం 1వ పట్టణ పోలీసుస్టేషన్‌లో సి.ఐ వి.రెడ్డెప్పతో కలిసి రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవనం సాగించాలన్నారు. అలాగే అనంతపురం 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలన్నారు. అలాకాకుండా పాతపంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ ప్రతాపరెడ్డి

కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల, విడపనకల్లు మండల పరిధిలోని పోలికి, హంచనహల్ గ్రామాల్లో సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్లుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు కేవలం స్వార్ధ రాజకీయాలు చేసి కేంద్రంలోని బిజెపికి తొత్తులుగా మారాయన్నారు. తద్వారా ప్రత్యేక హోదా, విభజన హామీలు, పరిశ్రమల ఏర్పాటు, రైతు సమస్యలను పరిష్కరించడంలో వైసిపి, టిడిపిలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేంద్రంతోపాటు రాష్ట్రంలో కూడా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. ఇప్పటి వరకూ టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించిన ప్రజలు, కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వజ్రకరూరు మండల కన్వీనర్ విరుపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, చాంబల సుఫ్యాకర్, రామకృష్ణ, సిపిఐ కన్వీనర్ సుల్తాన్, కాంగ్రెస్ వజ్రకరూరు మండల కన్వీనర్ శ్రీకాంత్‌వర్మ, రాష్ట్ర యూత్ సెక్రటరీ పోసా రాము, లోకేష్, వెంకటరెడ్డి, చిన్న, చంద్ర, చాకలి చంద్ర, రవి, గోపాల్, చిన్నకేశవులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న వై.మధుసూదన్‌రెడ్డి

'కాలవ' సతీమణి ప్రచారం

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని 30వ వార్డులో టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సతీమణి కాలవ విజయలక్ష్మి ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనార్జున, అంజి, ఖలందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాలవ విజయలక్ష్మి

'సంక్షేమం' పేరుతో వైసిపి మోసం : పయ్యావుల

ప్రజాశక్తి-వజ్రకరూరు

సంక్షేమం, అభివృద్ధి పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఆదివారం వజ్రకరూరు మండల పరిధిలోని పీసీ కొత్తకోట, పీసీ చిన్నప్యాపిలి, పీసీ.పెద్ద ప్యాపిలి, ప్యాపిలి తండా, కొత్త కడమలకుంట, పాత కడమలకుంట, రాగులపాడు, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ఐదేళ్లలో రైతు, ఉద్యోగ, నిరుద్యోగ, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేసిందన్నారు. ఈనేపథ్యంలో అన్నివర్గాల ప్రజలు బాగుండాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి నాయకులు గజమాలతో పయ్యావుల కేశవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వెంకటేసులు, ఉపాధ్యక్షులు నాగేంద్ర, మాజీ ఎంపిటిసి నాగన్న, లక్ష్మమ్మ, నాయకులు సీనప్ప, అడివప్ప, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

చరిత్రలో నిలిచిపోయేలా జగన్ పాలన

ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

వృద్ధుడికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-పుట్లూరు

దేశ చరిత్రలో ఎవరికీ సాధ్యం కానివిధంగా సిఎం జగన్ పాలన అందించారని, అదే సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైసిపికే పట్టం కట్టాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శనగలగూడూరు, తక్కళ్లపల్లి, పోతిరెడ్డిపల్లి, గాండ్లపాడు, ఎస్.తిమ్మాపురం, కొండేపల్లి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఊసే లేకుండా ప్రజలను అన్నివిధాలా మోసం చేశారన్నారు. అదే జగనన్న అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేశారన్నారు. దీంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. నేరుగా జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేక చంద్రబాబు కూటమితో ఎన్నికలకు వచ్చారన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా జగనన్నను ఏమీ చేయలేరన్నారు. అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మహేశ్వర్‌రెడ్డి, జనార్ధన, రామానుజన్‌రెడ్డి, ఓబులేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే కళ్యాణదుర్గం అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే కళ్యాణదుర్గం అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. ఆదివారం కుందుర్పి మండలంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకుల మాయమాటలతో ప్రజలు మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందిస్తానన్నారు. టిడిపి నాయకులు ప్రతిదానికీ డబ్బుల రూపంలో రేటు కట్టి కర్ణాటక రాష్ట్రం, అనంతపురం నుంచి బౌన్సర్లను తీసుకొచ్చి అమాయకులైన ప్రజలపై దాడులు చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా తాను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తే కుందుర్పి మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చారన్నారు. ఇప్పుడు కూడా మంచి మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి, చందన శివాజీ, కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, జడ్పిటిసి రాధాస్వామి, ఎంపిపి కమల నాగరాజు, సర్పంచులు మహదేవమ్మ, వరలక్ష్మి వెంకటేశులు, కొమ్మ మమత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచనలు ఇస్తున్న సిబ్బంది

సజావుగా ఆదర్శ పాఠశాల ప్రవేశపరీక్ష

పుట్టపర్తి రూరల్ : మండలంలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. వివిధ ప్రాంతాల నుంచి 122 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపల్ రమేష్‌బాబు తెలిపారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎంఇఒ ప్రసాద్‌ను నియమించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎంఇఒ ప్రసాద్ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే ముందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.

27న ఉచిత ఖత్నా

పుట్టపర్తి : కొత్త చెరువులోని హజరత్ మస్తాన్ వలి దర్గాలో ఈ నెల 27వ తేదీ జామియా మసీదు ఆధ్వర్యంలో ముస్లిం బాలురకు ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ అతావుర్ రహిమాన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు దర్గా కాంప్లెక్స్‌లో అరటికాయల సత్తార్‌సాబ్, నూరుల్లా పుట్ వేర్, టీచర్ కుళ్లాయప్ప షాపుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. చిన్నారులకు మందులు, వస్తువులు ఇస్తామన్నారు.

పంచాయతీ కార్యదర్శి గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి- చిలమత్తూరు

మండలంలోని కొడికొండ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న నాగరాజు(40) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. చిలమత్తూరులో గుండెపోటుకు గురైన కార్యదర్శి నాగరాజును హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు. వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్న నాగరాజు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శిగా పని చేశారు. ప్రజల మన్ననలు పొందిన ఆయన అకాల మృతితో మండలంలోని ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంత్యక్రియలు సొంత మండలం తనకల్లులో జరగనున్నట్లు సన్నిహితులు తెలిపారు.

నాగరాజు (ఫైల్‌ఫొటో)

ఉచిత మూర్ఛవ్యాధి శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులోని ఆల్ హె లాల్ పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్. ఇటి రామ్మూర్తి 142 మంది మూర్ఛ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, వారందరికి రెండు నెలలకు సరిపడు మందులను పంపిణీ చేశారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని నియంత్రించ వచ్చన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు జెవివి అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు జిఆర్ శ్రీనివాసులు, అతవుల్లా, నాగేంద్ర చారి, అబ్దుల్ హక్, బాలగంగాధర్ నాయక్, గంగిరెడ్డి, మంజునాథ చారి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులను పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు ఈటీ రామ్మూర్తి

ఎస్సీ నియోజకవర్గంలో అగ్ర కులాల పెత్తనమా?

అభ్యర్థి మార్పుతో అధిష్టానంపై తెలుగుతమ్ముళ్ల ఆగ్రహం

ప్రజాశక్తి-మడకశిర

ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన మడకశిరలో అగ్ర కులాల పెత్తనం ఏంటని స్థానిక తెలుగు తమ్ముళ్లు పార్టీ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంఖారావం యాత్రలో భాగంగా ఇటీవల మడకశిరకు వచ్చిన నారా లోకేష్ బహిరంగ సభలోనే మాజీ ఎమ్మెల్యే ఈరన్న కొడుకు డాక్టర్ సునీల్‌కుమార్‌కు మడకశిర టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నామని, ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపమని ప్రజలను కోరారు. అప్పటి నుంచి తెలుగు తమ్ముళ్లు సునీల్‌కుమార్‌కు మద్దతుగా (35 రోజులుగా) ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తూ వచ్చారు. అయితే గత శనివారం మడకశిర అభ్యర్థిని మారుస్తామని చెప్పడంతో ఒక్కసారిగా వారిలో ఆందోళన వ్యక్తమైంది. ఆదివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబు ఎంఎస్.రాజుకి బీ ఫారం కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహావేశాలకు లోనై మడకశిర పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాలను తగలబెట్టారు.

మాజీ ఈరన్న ఆధ్వర్యంలో సమావేశమైన టిడిపి అసమ్మతి నాయకులు

పసుపు జెండా వద్దని నినాదాలు చేశారు. నాన్ లోకల్ వద్దు.. లోకల్ ముద్దు.. అని నినాదాలతో హోరెత్తించారు. ఇదే అంశంపై మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆదివారం గుడిబండ మండలంలోని ఓ కార్యకర్త తోటలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మండల కన్వీనర్లు పాల్గొని డాక్టర్ సునీల్ కుమార్‌ను స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దింపాలని కోరినట్లు తెలుస్తోంది.

అవకాశమిస్తే పురాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

ప్రజాశక్తి-హిందూపురం

నియోజక వర్గ ప్రజలందరు ఒక్కసారి అవకాశం కల్పిస్తే హిందూపురం నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తామని వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, కురుబ దీపిక అన్నారు. ఆదివారం సూరప్ప కట్ట కింద వైసిపి సీనియర్ నాయకులు ప్రశాంత్ గౌడ్, జ్యోతి, యువ నాయకులు అనిల్, అర్జున్, దినేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, రామాంజి, లాయర్ వెంకట్ రెడ్డి తద తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హిందూపురం ప్రాంత ప్రజలు గత 40 సంవత్సరాలుగా టిడిపిని ఆదరిస్తున్నారన్నారు. అయినప్పటికి ఈ ప్రాంతాన్ని వారు కనీస అభివృద్ధి చేయలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచి హైదరాబాదులో ఉంటున్నారని ఎప్పుడు అందుబాటులోనే

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి దీపిక

ఉండడం లేదని అన్నారు. తాము లోకల్ వ్యక్తులమని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటామని అన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నతోనే సాధ్యం అని అన్నారు. అనంతరం వాల్మీకి వీధిలో గల శ్రీ వాల్మీకి రామ భజన మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో పార్వతి, సునీత, రేఖ, రాము, దినేష్, రాజేష్, కళ్యాణ్ వాల్మీకులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-బత్తలపల్లి

గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం మండలంలోని వెంకటగారిపల్లి, బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గొడవలు, బెదిరింపులు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. పేకాట, మట్కా, మద్యం విక్రయించే వారి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారించాలన్నారు. ఇళ్ల తనిఖీలు చేయగా ఇందిరమ్మ

వెంకటగారిపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

కాలనీలో నాగేశ్వరిని అదుపులోకి తీసుకుని ఆమె నుంచి 9 మద్యం బ్యాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రౌడీషీటర్లు, గత కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు తిరుపాలు, సోమశేఖరమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్లను పరిరక్షించాలి

డాక్టర్ శంకర నారాయణ, కామరాజు

ప్రజాశక్తి-మడకశిర

చెట్లను పరిరక్షించాలే కానీ ఎక్కడికక్కడ నరికే హక్కు ప్రజలకు ఎవరు ఇచ్చారని ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ శంకర నారాయణ, మడకశిర గ్రీన్ భారత్ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు ప్రశ్నించారు. అగళి మండలంలోని ఇరిగేపల్లి వద్ద స్వర్ణ నది తీరం సమీపంలో ఆదివారం చెట్లు నరికి వేశారు. దీనిపై వారు మాట్లాడుతూ చెట్లను నరికివేయడం దారుణం, దీనిని కట్టడి చేస్తారా చేయరా అని అధికారులను ప్రశ్నించారు. చెట్ల నరికివేతను కట్టడి చేయకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో దారుణమైన పరిస్థితులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎండలు తీవ్రమై పక్షులు, మనుషులు

పెద్ద పెద్ద వృక్షాలను నరికేసిన అక్రమార్కులు

చనిపోతున్నారు. చెట్లు నరికి వేయడం వల్ల చివరకు ఆక్సిజన్ కూడా కరువవుతుందన్నారు. జీవకోటి మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. భవిష్యత్తులో ఆక్సిజన్ లేక పక్షులు, చెట్లు లేక అడవి జంతువులు కనుమరుగవుతాయన్నారు. చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చెట్ల నరికివేతను అరికట్టాలని శంకర నారాయణ, కోడిపల్లి కామరాజు కోరారు.

సవితమ్మకు మద్దతుగా ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-రొద్దం

టిడిపి మండల నాయకులు ఆదివారం మండలంలోని నల్లూరు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మను, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నరహరి, నరసింహులు, చిన్న ప్పయ్య, చంద్రమౌళి, వెంకట్రామిరెడ్డి, ఆంజనేయులు, మాధవనాయుడు, నల్లూరు నాగరాజు, హనుమంతరాయప్ప, నాగేంద్ర, పెట్రోల్ బంక్ క్రిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి ఉచిత వేసవి బడి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో మే 1 నుండి జూన్ 1 వరకు ఉచిత వేసవిబడి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.సాయికళ, కె.మారప్ప దంపతులు ఆదివారం తెలిపారు. గత 26 సంవత్సరాలుగా వస్తురూపేణా దాతలు అందించిన సహకారంతో నెల రోజుల పాటు విద్యార్థులకు శిక్షణతో పాటు భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో చదువుతో పాటు కరాటే, కంప్యూటర్, యోగ, క్రీడలు, సంగీతం, నృత్యాలు, చిత్రలేఖనం తదితర అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 6-14 సంవత్సరాల మధ్య గల పట్టణ, గ్రామీణ ప్రాంతాల చిన్నారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 9441144630 సంప్రదించాలని కోరారు.

నింకంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని నింకంపల్లిలో నింకంపల్లి జామియా మసీదు ముతవల్లీషేక్ అంజద్, సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూక్ ఖాన్‌ల ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వైద్యుల సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం స్థానిక మసీదు ఆవరణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు డిగ్రీ కాలేజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.మునీర్ అహ్మద్, సాధుచెట్టి సంఘం అధ్యక్షులు జేఈ. వెంకటస్వామి, ఫైరోజ్ సేట్ పాల్గొన్నారు. సప్తగిరి ఆసుపత్రికి చెందిన వైద్యులు 300 మందికి వివిధ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఇందులో వివిధ జబ్బులతో బాధపడుతున్న 50 మందిని శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ముస్తాక్ అహ్మద్, సాదత్, నూరుల్లా, షబ్బీర్, ఉబేదుల్లా హుసేన్, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

'బాబును మళ్లీ రప్పిద్దాం'

గుత్తి : మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన 'బాబు మళ్లీ రప్పిద్దాం' అనే కార్యక్రమానికి గుంతకల్లు నియోజవర్గానికి చెందిన తెలుగు యువత నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పి.రవితేజ (హోటల్ రవితేజ), రవిరెడ్డి, మంజురెడ్డి, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు రమేష్‌నాయక్, ఆవుల శివ, లింగరాజుయాదవ్, ప్రధాన కార్యదర్శి ఆమ్లెట్ మోహన్ యాదవ్, పునీత్, మహేష్, గంగాధర్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శైలజారెడ్డి

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆశీర్వదించండి

చెన్నేకొత్తపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మను, రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోపుదుర్తి శైలజరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆమె ఆదివారం చెన్నేకొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద ఆమెను ఆడబిడ్డలా అక్కున చేర్చు కుని ఆప్యాయంగా పలకరించారు. ఆమె మాట్లాడుతూ జగన్ పాలనలో చరిత్రలో ఎన్నడూ లేని విధం గా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉందన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వనం గంగిరెడ్డికి కండువా వేసిన మక్బూల్

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

కదిరి టౌన్ : నల్లచెరువు మండలానికి చెందిన రెస్కో మాజీ ఛైర్మన్ వనం గంగిరెడ్డి, ఆయన కుమారుడు సాయివర్ధన్‌రెడ్డి టిడిపిని వీడి వైసిపిలో చేరారు. పట్టణంలోని తన నివాసంలో ఆదివారం వారికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్. మక్బూల్ అహ్మద్ వైసిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మక్బూల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తండ్రీ, కొడుకుల సహకారం వైసిపికి ఎంతో అవసరమని, గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించడం జగన్‌తోనే సాధ్యమని, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సిపల్ ఛైర్మన్ పరికి సాధిక్‌బాషా, వైస్ ఛైర్మన్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, లింగాల లోకేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఓంప్రకాష్, బండారు మురళి, షాను, నాయకులు గోపాలకష్ణ, కులశేఖర్‌రెడ్డి, వివేకానందరెడ్డి, కోటిరెడ్డి, సలీం పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టిడిపికి ఓటు వేయండి

కదిరి టౌన్ : రాష్ట్ర, పట్టణ అభివృద్ధి కోసం ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని నిజాంవలి కాలనీ 15వ వార్డులో ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కెఎస్.బహవుద్దీన్, డైమండ్ ఇర్ఫాన్, 15వ వార్డ్ ఇన్‌ఛార్జి హైదర్, కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, క్రిష్టప్ప, ఎంఎన్ ఫయాజ్ అలీఖాన్, మాజీ కౌన్సిలర్లు కటికిల ఖాదర్‌బాషా, అయూబ్, జిలాన్ పాల్గొన్నారు.

కందికుంటకు మద్దతుగా ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం రూరల్ మండలంలోని బాలప్పగారిపల్లి, తండా, మత్తునగారిపల్లి, కుమ్మరవాండ్ల పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన బాబుష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు కందికుంటకు మహిళలు హారతులు పట్టగా నాయకులు పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. కందికుంట మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌కు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కందికుంటకు హారతి ఇస్తున్న మహిళలు

వైసిపికి మరో అవకాశం ఇవ్వండి : మక్బూల్

ప్రజాశక్తి-కదిరి టౌన్

వచ్చే ఎన్నికలలో వైసిపికి మరోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ప్రజలను కోరారు. ఆయన ఆదివారం పట్టణంలోని 30వ వార్డులో పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మక్బూల్ మాట్లాడుతూ సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలనే ఆలోచనతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించి మీ అందరికీ సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వం కొనసాగడానికి జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సిపల్ ఛైర్మన్ పరికి సాధిక్‌బాషా, వైస్ ఛైర్మన్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్, నాయకులు సాదత్ అలీఖాన్, ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్బూల్ భార్య దిల్షాద్ ప్రచారం

కదిరి టౌన్ : కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్, హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మకు మద్దతుగా ఆదివారం మక్బూల్ భార్య దిల్షాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 21వ వార్డులో ఇన్‌ఛార్జి పిఎండి.షకీల్, సేగు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ మహిళా పక్షపాతి జగన్‌కు మరోమారు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గంగాదేవి, వేమల ఫర్హాన ఫయాజ్, వి.రాఘవేంద్ర, పవన్, ఆరిఫ్, అమీనుల్లా, జావీద్, అలీ, రాము, వార్డు మహిళలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థి మక్బూల్, నాయకులు

వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గాండ్లపెంట

వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఆదివారం మండలంలోని కటారుపల్లి పంచాయతీలోని కటారుపల్లి క్రాస్, దోరణాల, గజ్జల వాండ్లపల్లి, గొల్లపల్లి దళితవాడ, తదితర గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ అమ్మఒడి, రైతు భరోసా, మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం జగన్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఓటర్లకు వివరించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బిఎస్ మక్బూల్‌అహ్మద్, ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఇన్‌ఛార్జి శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీందర్‌రెడ్డి, ఎంపిపి జగన్, వైఎస్ ఎంపిపి గంగోజమ్మ, సర్పంచులు రవీంద్రనాయక్, గంగోజమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న అత్తార్ చాంద్‌బాషా, పూల శ్రీనివాసరెడ్డి

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా : పోలన్న

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తానని వడ్డెర సంఘం నాయకులు దలవాయి సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పోలన్న విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు వడ్డెర్లను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది ఓటర్లు ఉన్నా తగినన్ని సీట్లు కేటాయించకపోవడంపై మండిపడ్డారు. పుట్టపర్తి ఎమ్మెల్యే టికెట్ కచ్చితంగా వడ్డెర్లకు ఇస్తానని చెప్పి మాట తప్పారని, దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వడ్డెర్ల సత్తా ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ నెల 24న స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని తెలిపారు. దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి నియోజక వర్గంలో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు కృష్ణమూర్తి, గంగులప్ప, ఉత్తన్న, సుధాకర్, పెద్దన్న, సూరి, శివ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న పోలన్న

సునీత సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లిలో ఎస్సీ కాలనీకి చెందిన 20 వైసిపి కుటుంబాలు ఆదివారం టిడిపి అభ్యర్థి సునీత సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి కార్యకర్తలైన బి.ఓబుళపతి, ఎంఎ.ఓబులేసు, వైఎ.సుబ్బరాయుడు, ఎ.సునీల్, పి.తేజ, ఎస్.ఓబులేసు, పివి.చిన్ననాగయ్య, పి. భాస్కర్, కె.శివ, మన్నీల ఓబుళపతి, కె.లక్ష్మి, సి.పెద్దముత్యాలు, బి.నంద, కె.సుధారాణి, బి.నవీన్, బి.ప్రశాంతి, తదితరులకు అనంతపురం నగరంలో సునీత టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వా నించారు.

కూటమి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-బత్తలపల్లి

తాడిమర్రి మండలంలోని నిడిగల్లు, నార్సింపల్లి, పిన్నదరి, పుల్లపల్లి, ఏకపాదంపల్లి, పుల్లనారా యణపల్లి, బీరంపేట, పూలఓబయ్యపల్లి గ్రామాల్లో శనివారం కూటమి అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏకపాదంపల్లిలో వారిని కూటమి శ్రేణులు గజమాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ జగన్ పాలనలో వైసిపి ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అక్రమార్జనపై దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గంలోని సమస్యలన్నిం టినీ పరిష్కరిస్తామన్నారు. కష్టాలు, కబ్జాలను చూసిన ప్రజలు భవిష్యత్తులో అభివృద్ధి, శాంతియుత వాతావరణం చూస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిర్రాజు నగేష్, రాజశేఖర్, దాము, శ్రీనివాసులు, ప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న చెరువు నీరు

పుట్టపర్తి : కొత్తచెరువు సమీపంలోని బుక్కపట్నం చెరువులో తూములు మూసివేయకపోవడంతో నీరు వథాగా పోతున్నాయి. గతేడాది అక్టోబర్‌లో రైతులు చెరువు కింద ఆయకట్టులో వరి పంట సాగు చేశారు. ఆ పంటలు పూర్తయినా తూములు మూసివేయకపోవడంతో చెరువులో నుంచి నీరు వృథాగా బయటకుపోతుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులుగా నీరు వృథాగా పోతున్నా అధికారులెవరూ పట్టించుకున్న పాపాను పోలేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తూములను మూసివేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి- సోమందేపల్లి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్‌కు మద్దతుగా ఆదివారం పార్టీ సీనియర్ నాయకులు జయశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని 18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఉషశ్రీచరణ్‌ను ఎమ్మెల్యేగా, బోయ శాంతమ్మను ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందాలంటే జగన్ సిం కావాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, సింగిల్‌విండో ఛైర్మన్ సూర్యప్రకాష్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, గణేష్, బోయ బాబు, తయూబ్, భాస్కర్‌నాయక్, శేషాద్రి, నాయకులు నరసింహా, వెంకటేష్, శంకర్‌రెడ్డి, నిషార్ పాల్గొన్నారు.

ఉషశ్రీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

పేదల కోసం పనిచేసే వైసిపిని గెలిపించుకుందాం

ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ఎన్నికల్లో పేదల పార్టీ అయిన వైసిపిని గెలిపించుకుందామని పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దు కుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం ఓడిసిలో మండలంలోని తంగేడుకుంట, అల్లాపల్లి, సున్నంపల్లి, తిప్పేపల్లి, ఒడిసి, మామిళ్లకుంటపల్లి, కొండకమర్ల గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమా వేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వైసిపి పేదల పార్టీ అని, పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నో ఏళ్లుగా కరువు కాటకాలతో అల్లాడుతున్న పుట్టపర్తిని జగన్ నాయకత్వంలో గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన వ్యక్తి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి ఇప్పుడు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యపట్టారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సత్య సాయి జిల్లా, 3 జాతీయ రహదారులు సాధించామని, హంద్రీనీవా కాలువల ద్వారా 193 చెరువులకు నీరు అందించడమే లక్ష్యంగా రూ. 864 కోట్లతో పనులు, 0.5 టిఎంసిల నీటి సామర్థ్యం గల ప్రాజెక్టు పనులు

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ప్రారంభించామన్నారు. జగన్ నాయకత్వంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తయారు తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కావున ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, తుమ్మల షామీర్‌బాషా, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, బాబా ఫకృద్దీన్, గోవిందు, జగన్‌మోహన్ చౌదరి, రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మజీద్, రామసుబ్బారెడ్డి, రఫిక్, జానిబాషా, ఆనంద్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రఘువీరారెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సిడబ్ల్యుసి మెంబర్ ఎన్.రఘువీరా రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన గుడిబండ మండలంలోని చోరగిరి, మందలపల్లి, దిన్నెహట్టి, తండా, గొల్లహట్టి, తదితర గ్రామాల్లో పార్టీ అభ్యర్థి సుధాకర్‌తో కలిసి పర్యటించారు. రఘువీరా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. సుధాకర్‌ను గెలిపిస్తే హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపడానికి కృషి చేస్తామన్నారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా ప్రతి గ్రామానికి నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. రైల్వే లైన్ పూర్తి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. ఆర్.అనంతపురం సమీపంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులు వలస పోకుండా ఆదుకుంటామన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ మందలపల్లి నాగరాజు, నరసయ్య గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నీటి విషయంలోనూ ఎమ్మెల్యే రాజకీయాలు'

మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మనిషి అనే వాడు నీటి విషయంలో రాజకీయాలు చేయడని.. కానీ వైసిపి నాయకులు మాత్రం నీటి విషయంలో పార్టీలు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఆదివారం మండలంలోని ప్యాదిండి, చందమూరు, చిన్నపల్లి, హరియాన్‌చెరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె రోడ్ షో చేపట్టగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పూల వర్షం కురిపిం చారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్, మినీమేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే టిడిపి హయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సునీత మాట్లాడుతూ ప్యాదిండి గ్రామంలో గతంలో పరిటాల రవి కాలనీ నిర్మించగా వైసిపి పాలనలో గ్రామంలో చిన్న అభివృద్ధి పని కూడా చేయ లేదన్నారు. ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. గ్రామంలో వైసిపి నాయకుల అరాచకాలను ఎదురించి టిడిపితోనే ఉన్న వారందరికీ తగిన ప్రధాన్యం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పి

ప్రచారంలో సునీత సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

అదే నీటిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేరూరు డ్యాంకు నీరందించడమేనని తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో కొందరు వైసిపి నాయకులు భుజాన వేసుకుని ప్రకాష్‌రెడ్డిని గెలిపించారని.. కానీ వారికి ఎలాంటి న్యాయం జరిగిందో ఒకసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. అనంతపురంలోని సునీత క్యాంప్ కార్యాలయంలో కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల నుంచి 60 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా సునీత వారికి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షేమ పథకాలు చూసి వైసిపికి ఓటు వేయండి

ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

ప్రజాశక్తి-కదిరి టౌన్

సంక్షేమ పథకాలను చూసి వైసిపికి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ప్రజలను కోరారు. ఆయన శనివారం పట్టణంలోని 15వ వార్డు నిజాంవలి కాలనీలో కౌన్సిలర్ ఇలాహి ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే కూటమి విమర్శలను నమ్మవద్దని సూచించారు. జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, రైతాంగం సైతం పాడి పంటలతో సుభిక్షంగా ఉంటూ ప్రశాంత జీవనం గడుపుతున్నారన్నారు. మాయమాటలు బూటకపు హామీలు ఇచ్చే చంద్రబాబును నమ్మి మోస పోవద్దు అన్నారు. ఎన్నికల్లో మొదటి ఓటు వేయబోతున్న యువకులు 'నా మొదటి ఓటు జగనన్నకే' అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మున్సిపల్ ఛైర్మన్ నజి మున్నీసా సాధిక్, వైస్ ఛైర్మన్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా పాల్గొన్నారు.

ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న మక్బూల్ అహ్మద్

వైసిపికి ఓటు వేస్తే మీ జీవితం గల్లంతే : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ఎన్నికల్లో వైసిపికి ఓటు వేస్తే మీ జీవితం గల్లంతే అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పల్లె ఆదివారం మండలంలోని మిట్టపల్లి పంచాయతీలోని వణుకువారిపల్లి, అల్లాపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్, మినీమేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే టిడిపి హయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలు, దౌర్జన్యాలను వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డిని, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు టిడిపిలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామాంజనే యులు, కిష్టప్ప, చంద్రశేఖర్‌నాయుడు, తదితరులకు పల్లె టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, మండోజి ఆరిఫ్‌ఖాన్, చాంద్‌బాషా, అంజనప్ప, లాయర్ రాజశేఖర్, పీట్ల సుధాకర్, షాను, నిజాం, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, రాజారెడ్డి, ఓబుల్‌రెడ్డి, పొగాకు జాకీర్ అహ్మద్, గంగాధర్, పొగాకు షానవాజ్ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి హారతి ఇస్తున్న మహిళలు

ఉషశ్రీచరణ్‌కు వైసిపి బీఫామ్

సోమందేపల్లి : వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని తాజా మాజీ మంత్రి నివాసంలో పెనుకొండ అభ్యర్థి ఉషశ్రీచరణ్‌కు ఆ పార్టీ నాయకులు పృథ్వీరెడ్డి బీ ఫామ్ అందజేశారు.

పృథ్వీరెడ్డి బీ ఫామ్ అందుకుంటున్న ఉషశ్రీచరణ్

టిడిపి అభ్యర్థులకు చంద్రబాబు బీ ఫామ్‌లు అందజేత

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎస్ రాజును నియమించారు. పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఎంఎస్ రాజుకు ఆదివారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు బీ ఫామ్ అందజేశారు. ఆయనతో పాటు హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారథి, పెనుకొండ అభ్యర్థి సవితమ్మ, పుట్టపర్తి అభ్యర్థి సింధూరరెడ్డి, హిందూపురం అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, తదితరులకు చంద్రబాబు బీ ఫామ్ అందజేశారు. అనంతరం చంద్రబాబు వారికి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ, ప్రతి వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.

ఉండవల్లిలో చంద్రబాబు నుంచి బీ ఫామ్ అందుకుంటున్న బాలకృష్ణ, సవితమ్మ, బికె.పార్థసారధి, ఎంఎస్ రాజు , పల్లె సింధూరరెడ్డి

కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన ఎంపిటిసి పుల్లయ్య

వైసిపి ఎంపిటిసి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి-2 ఎంపిటిసి సభ్యులు పుల్లయ్య ఆదివారం పట్టణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. పుల్లయ్యకు కంది కుంట టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కందికుంట మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విసుగుచెంది టిడిపిలో చేరుతున్నారన్నారు. వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని కందికుంట భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

C M Y K